# మిత్రుడు దవాఖానలో ఉన్నాడని ఫోన్

## రూ.లక్షా63వేలకు సైబర్ నేరగాళ్ల టోకరా

ధర్పల్లి, జనవరి 7: మిత్రుడు ఆపదలో ఉన్నాడని నమ్మించి, రూ.లక్షా 63వేలకు సైబర్ నేరగాళ్లు టోకరా వేసిన ఘటన ధర్పల్లి మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై రామకృష్ణ తెలిపిన ప్రకారం.. ధర్పల్లికి చెందిన అమ్రాద్ ప్రశాంత్‌కు నవంబర్ ఒకటో తేదీ మధ్యాహ్నం గుర్తు తెలియని సెల్ నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. నేరస్తుడు ప్రశాంత్ మిత్రుడు రవి లాగా మాట్లాడాడు. తనకు ఆరోగ్యం బాగా లేదని, దవాఖానలో ఉన్నానని, అర్జెంట్‌గా డబ్బులు పంపించమని కోరారు. దీంతో సదరు యువకుడు ఏమీ ఆలోచించకుండా నేరస్తుడు తెలిపిన నంబర్‌కు రూ.1,63,100 పంపించాడు. అనంతరం రవికి ఫోన్ చేసి డబ్బులు పంపించాను, వచ్చాయా అని అడిగాడు. తాను ఆరోగ్యంగా ఉన్నానని, డబ్బులు ఎందుకు పంపించావని రవి సదరు యువకుడిని ప్రశ్నించాడు. దీంతో తాను సైబర్ నేరస్తుల చేతిలో మోసపోయినట్లు గ్రహించిన రవి వెంటనే సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా ధర్పల్లి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల పేరిట ఆపదలో ఉన్నారని, డబ్బులు పంపించాలని సైబర్ నేరస్తులు ఫోన్ చేస్తారని, పూర్తి వివరాలు తెలుసుకోకుండా డబ్బులు పంపించవచ్చని సూచించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే '1930'కు ఫిర్యాదు చేయాలన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాల్సిందే..
- బాన్సువాడ బల్దియా వైస్ చైర్మన్ షేక్ జుబేర్

పొతంగల్, జనవరి 7: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, అధికారం చేపట్టిన కాంగ్రెస్.. హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ జుబేర్ అన్నారు. పొతంగల్, కోటగిరి ఉమ్మడి మండలాల్లో మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జుబేర్ మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని, రూ.12 వేలు ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాదని, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోచి గణేశ్, రాము, నవీన్, ఫారూక్, సమీర్, సురేశ్, ఆరీఫ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పొతంగల్‌లో నిరసన వ్యక్తంచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఫుడ్ డెలివరీ బాయ్‌తో యువకుల ఘర్షణ

## పరస్పరం దాడులు, ఇరువర్గాలకు చెందిన ఎనిమిది మందిపై కేసు

వినాయక్‌నగర్, జనవరి 7 : ఫుడ్ డెలివరీ బాయ్, ఫుడ్ ఆర్డర్ చేసిన యువకుల మధ్య వాగ్వాదం జరిగి, ఘర్షణ చోటుచేసుకున్నది. ఈ ఘటన నగరంలో సోమవారం రాత్రి జరిగింది. ఫోర్త్ టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై శ్రీకాంత్ తెలిపిన ప్రకారం ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని అమ్మ వెంచర్ ఏరియాలో ఐదుగురు యువకులు కూర్చొని మద్యం తాగుతున్నారు. అందులో శశాంక్ అనే యువకుడు మండీ చికెన్ బిర్యానీ ఆర్డర్ పెట్టడంతో.. స్విగ్గీ డెలివరీ బాయ్ దానిని తీసుకొచ్చాడు. అప్పుడే ఆర్డర్ క్యాన్సిల్ చేసినట్లు డెలివరీ బాయ్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో ఆర్డర్ క్యాన్సిల్ చేసినందుకు సర్వీస్ చార్జితోపాటు వెయిటింగ్ చార్జి కలిపి రూ.వంద ఇవ్వాలని వారికి చెప్పాడు. తాము సర్వీస్ చార్జి రూ.30 మాత్రమే ఇస్తామని పట్టుబట్టడంతో బాయ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తన మిత్రులు ఇద్దరిని తీసుకొని మళ్లీ అక్కడికి వచ్చి, ఆర్డర్ పెట్టిన వారితో వాగ్వాదానికి దిగారు. ఇరు వర్గాలకు చెందిన వారు పరస్పరం దాడి చేసుకున్నారు. దాడిలో డెలివరీ బాయ్‌తోపాటు ఆర్డర్ చేసిన ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. డెలివరీ బాయ్ బైక్‌ను యువకులు బ్రిడ్జి పైనుంచి కిందికి పడేశారు. విషయం తెలుసుకున్న మైనార్టీ నాయకులు దవాఖానకు తరలివచ్చారు. డెలివరీ బాయ్‌పై దాడిచేసిన యువకులపై ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## వివేకానంద బోధనలు అనుసరణీయం

పొతంగల్(కోటగిరి), జనవరి 7: స్వామి వివేకానంద చెప్పిన సూక్తులు, బోధనలు నేటి యువతకు అనుసరణీయమని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోదమాయనందజీ అన్నారు. కోటగిరిలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విగ్రహ దాత, మాజీ ఎంపీ బీబీ పాటిల్, సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్, పీవీ సుబ్బారావు, కోటగిరి రామకృష్ణ సేవా సమితి సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి విక్రయదారులకు ఆహార భద్రతపై శిక్షణ

కంఠేశ్వర్, జనవరి 7: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జాతీయ వీధి విక్రేతల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వీధి విక్రయదారులకు ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. వంద మంది వీధి ఆహార విక్రేతలకు శిక్షణ ఇవ్వడంతోపాటు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సీహెచ్ రమేశ్ మాట్లాడుతూ.. వీధి వర్తకులు స్వచ్ఛమైన, కల్తీలేని సరుకులతో ఆహార పదార్థాలను తయారు చేయాలన్నారు. నగర పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. ప్లాస్టిక్ పేట్లు, స్పూన్లు, పాలిథిన్ బ్యాగులు వినియోగించవద్దన్నారు. కార్యక్రమంలో ఆహార భద్రత శాఖ ప్రాంతీయ జోనల్ అధికారి ఎంఏ.ఖలీల్, జిల్లా ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వసూరాం, జాతీయ వీధి విక్రేతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాహన్, శిక్షకుడు డాక్టర్ ఆంజనేయులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు విక్రమ్, నవిత తదితరులు పాల్గొన్నారు.

## 21మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

వినాయక్‌నగర్, జనవరి 7: నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొత్తం 21 మందిపై కేసులు నమోదు చేశారు. వారిని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట మంగళవారం హాజరుపర్చారు. ఖానాపూర్ గ్రామానికి చెందిన రాజుగౌడ్‌కు రెండు రోజులు, నగరంలోని హబీబ్‌నగర్‌కు చెందిన షేక్ అబ్బూకు ఒక రోజు జైలు శిక్ష విధించారు. 19 మందికి రూ.28,500 జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

**వ్యాపారికి ఒక రోజు జైలు శిక్ష..**

నగరంలోని అహ్మద్‌పుర కాలనీకి చెందిన కిరాణా వ్యాపారి ఖలీల్ అర్ధరాత్రి వరకు దుకాణాన్ని తెరిచి ఉంచాడు. దీంతో టూ టౌన్ ఎస్సై యాసిర్ అరాఫత్ అతడిపై కేసు నమోదు చేసి, మంగళవారం మార్నింగ్ కోర్టులో హాజరు పరిచారు. దీంతో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ సదరు వ్యాపారికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## వాహనాల తనిఖీ..

## రూ.10.50లక్షలు స్వాధీనం

ధర్పల్లి, జనవరి 7: ధర్పల్లిలోని దుబ్బాక రోడ్డులో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వేగంగా వెళ్లడంతో.. వారిని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. బైకుపై వెళ్తున్న వాడి గ్రామానికి చెందిన కె.అరుణ్, సీతాయిపేట్‌కు చెందిన ఐ.సాయిలును తనిఖీ చేయగా.. రూ.పదిన్నర లక్షలు లభించాయి. డబ్బులు వివరాలు అడుగగా.. తమకు కోరుట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇచ్చాడని వారు పోలీసులకు తెలిపారు. డబ్బులకు సంబంధించి ఎలాంటి ఆధారాలూ లేకపోవడంతో పంచనామా నిర్వహించి, ఆదాయపన్ను వారికి అప్పగించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## చైనా మాంజా సీజ్

వినాయక్‌నగర్, జనవరి 7: జిల్లా ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పలు గాలిపటాల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. షాపుల్లోని 15 బెండళ్ల చైనా మాంజాను సీజ్ చేశారు. నిషేధిత మంజా విక్రయిస్తున్న ఎండీ అశ్రఫ్, ఎండీ హైమద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారిని రెండో టౌన్ ఎస్సై యాసిన్ అరాఫత్‌కు అప్పగించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నైట్ షెల్టర్ తనిఖీ



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి

కంఠేశ్వర్, జనవరి 7: నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో మున్సిపల్, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా నైట్ షెల్టర్‌ను జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ పి.పద్మావతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉంటున్న వారితో మాట్లాడి.. వసతి, సౌకర్యాలను తెలుసుకున్నారు. కేంద్రంలోని కిచెన్, నిద్రించే గదులు, బాత్ రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వ చేయూత పింఛన్లు మంజూరు కాలేదని, సెంటర్‌లో ఉచిత భోజన వసతి కల్పించాలని వృద్ధులు ఈ సందర్భంగా జడ్జికి విన్నవించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పీఆర్వో రమేశ్, మెప్మా సిబ్బంది మాధురి, శోభ, సీవోలు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అశోక్

చందూర్, జనవరి 7: చందూర్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. హాజరు పట్టికను తనిఖీ చేశారు. అనంతరం కారేగాం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

కంఠేశ్వర్, జనవరి 7: జాన్కంపేట్‌లోని సీటీసీలో12వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ వార్షిక శిబిరం కొనసాగుతున్నది. ఇందులో భాగంగా మంగళవారం కెడెట్లకు ఫైర్ ఫైటింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి నర్సింగ్‌రావు, సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

## నేడు 'విద్యుత్' అంతరాయం

కంఠేశ్వర్, జనవరి 7: జిల్లా కేంద్రంలోని 11 కేవీ ముబారక్‌నగర్ ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి ప్రసాద్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

సిరికొండ, జనవరి 7: జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. మండలంలో సొసైటీ, ప్రైవేట్ డీలర్ల పరిధిలో యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు. రైతులు ఒకేసారి కాకుండా, పంటకు అవసరం మేర దశల వారీగా యూరియాను తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో నర్సయ్య, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## లారీ దగ్ధం

వినాయక్‌నగర్, జనవరి 7: నగరంలోని నిజాంకాలనీలో నిలిపి ఉంచిన లారీలో మంటలు చెలరేగడంతో అగ్నికి ఆహుతైంది. ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లారీకి సోమవారం రాత్రి మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు వాటిని ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. లారీ కాలి బూడిదైంది. దీంతో ఈ ప్రమాదంలో రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందని డ్రైవర్ తెలిపాడు. ప్రమాద ఘటనపై లారీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరో టౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసుకున్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the General Public, Banks and all financial Institutions that one Sri Bandi Praveen S/o. Bandi Narsaiah, who approached my client Bank Piramal Capital and Housing Finance Limited. Nizamabad Branch for availing HOME LOAN facility by producing a Registered Sale Deed Doc. No. 14544/2012. Dated: 17-12-2012 from his Vendor Sri Parsa Limbadri S/o. Gangaram though his Attorney M/s. Koppula Constructions. Rep. by its Managing Partner Sri Koppula Narsaiah S/o. K. Chinna Narsaiah, the below mentioned schedule property with boundaries.

Schedule of Property "All that the Existing Semi Finished Residential Flat (Apartment) bearing Flat No.(402) .bearing Municipal No.7-91/402. lying in the Fourth Floor of VISHAL RESIDENCY (Apartment Complex), admeasuring total area (Undivided share of land) 36.82 Sq.Yards or 30.78 Sq. Meters. and Plinth area RCC Roof: 1450.00 Sq.feet including share in common areas and Car Parking and other facilities, constructed in Plot Nos. 91,92, 101 and 102 forming part of Survey Nos. 98/F, 99,100 and 102 of Mubarak nagar village Shivar, Mandal and District Nizamabad. as per G.P.L.P. No.4/90, situated at Balaji Nagar-I, Mubaraknagar, Village, Mandal and District Nizamabad, within the Gram panchayath limits of Mubaraknagar Village, Registration Sub-District and Registration District Nizamabad"

**AS BOUNDED BY: North:** Open to Sky, **South:** Open to Sky, **East:** 7'-0" wide Common Corridor then Flat No.403, **West:** Open to Sky.

The above said Registered GPA Doc. No.13600/2012. Dated: 26-11-2012, executed by Sri Parsa Limbadri S/o. Gangaram infavour of M/s. Koppula constructions, rep. by it Managing Partner Sri Koppula Narsaiah S/o. K.Chinna Narsaiah, the original Document of GPA (which is a Link Document) was missing from the hands of the vendors.

Hence, the General Public, Banks and Financial Institutions hereby informed that, whoever, having any objections, claims, rights or any sort of right/objections over the said schedule property covered by the above said document of GPA, they may write, or submit along with documentary proof in support of the same to the undersigned within (07) days from the date of publication of this notice, else subsequent claims cannot be entertained.

**Sd/- R.SRI RAMA GOUD,** Advocate,
D.No.3-3-276, Padmanagar Road No.4,
Nizamabad - 503001

# కొనసాగుతున్న హమాలీల నిరవధిక సమ్మె



వర్నిలో సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు



ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో సివిల్ సప్లయ్ హమాలీలు

డిచ్‌పల్లి/ రుద్రూర్(వర్ని)/శక్కర్‌నగర్/ఆర్మూర్ టౌన్, జనవరి 7: రాష్ట్ర సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ పిలుపు మేరకు డిచ్‌పల్లిలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా హమాలీలు గోదాం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. జిల్లా నాయకుడు ఓమయ్య మాట్లాడుతూ.. హమాలీల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మోహన్, గౌస్, దిలీప్, జాకీర్, బాలాజీ, నాగనాథ్, మనోహర్, లక్ష్మణ్, సంజు పాల్గొన్నారు. వర్నిలోని ఎంఎల్ఎస్ గోదాం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ సందర్శించి, సంపూర్ణ మద్దతు తెలిపారు. హమాలీల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్, రైతు సంఘం నాయకులు లక్ష్మణ్, రాములు, హమాలీ యూనియన్ నాయకులు యూసుఫ్, గౌస్, ఖాజా, మొయినుద్దీన్ పాల్గొన్నారు.

**హమాలీల అరెస్టు**

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న హమాలీలను బోధన్ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం బోధన్ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద బియ్యం లారీలు బయటికి వెళ్లకుండా హమాలీ కార్మికులు అడ్డు కూర్చున్నారు. దీంతో పోలీసులు వచ్చి వారిని అరెస్ట్ చేశారు. ఆర్మూర్‌లోని మార్కెట్ యార్డులో సమ్మె నిర్వహిస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకుడు అరెపల్లి సాయిలు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, జనవరి 7: మండల కేంద్రంలో నలుగురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దల రమేశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ సంబురాలు



కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, జనవరి 7: క్రిస్మస్ సందర్భంగా బోధన్ నియోజకవర్గం స్థాయి సంబురాలను పట్టణంలోని శక్కర్‌నగర్ సీఎస్ఐ చర్చిలో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం బోధన్‌లో అధికారికంగా నిర్వహించింది. బోధన్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన క్రైస్తవులకు ప్రభుత్వం తరఫున విందు భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. సీఎస్ఐ చర్చి వెనుక ఉన్న ప్రదేశంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థలం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. క్రిస్టియన్ల శ్మశాన వాటికకు గతంలో మూడెకరాల స్థలాన్ని కేటాయించామని గుర్తుచేశారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో నోట్లు తీసుకుని ఓట్లు వేయవద్దని, మంచి నాయకులను మాత్రమే ఎన్నుకోవాలని సుదర్శన్‌రెడ్డి హితవు చెప్పారు. క్రిస్టియన్స్ అసోసియేషన్ బోధన్ నియోజకవర్గం అధ్యక్షుడు అనంతయ్య చౌదరి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి శరత్‌రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ బి.గంగాశంకర్, టౌన్ సీఐ వెంకట నారాయణ, నియోజకవర్గం క్రిస్టియన్ అసోసియేషన్ కార్యదర్శి ఫాస్టర్ ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ సీహెచ్ తిమోతి, సహాయ కార్యదర్శి, శక్కర్‌నగర్ సీఎస్ఐ చర్చి కమిటీ చైర్మన్ డి.జ్యోతిరాజ్, కోశాధికారి వివేక్‌రాజ్, ప్రతినిధులు చర్చి పాస్టర్ రెవరెండ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 9న 'రైతు భరోసా'పై నిరసన

శక్కర్‌నగర్, జనవరి 7: కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా'పై రైతులను మోసం చేయడంపై ఈనెల 9న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్ వెల్లడించారు. పట్టణంలో మంగళవారం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలి



మాట్లాడుతున్న సీజీఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ

నవీపేట, జనవరి 7: వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్-2 చైర్మన్ ఎరుకుల నారాయణ సూచించారు. మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెపాసిటర్ ఏర్పాటు చేసుకుంటే మోటర్లు కాలిపోకుండా ఉంటాయని అన్నారు. రైతులు సొంతంగా ట్రాన్స్‌ఫార్మర్లకు రిపేరు చేసుకోవద్దని చైర్మన్ సూచించారు. జన్నేపల్లి, నవీపేట సెక్షన్ పరిధిలోని పలువురు వినియోగదారుల నుంచి ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో టీజీఎన్‌పీడీసీఎల్ టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్, ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి, నవీపేట, జన్నేపల్లి ఏఈలు ఆనంద్ కుమార్, శ్రీనివాస్, లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం**

మోర్తాడ్, జనవరి 7: సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో మండల ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. వారిని మండల ఎస్సీ, ఎస్టీ యూనియన్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల ఎంఈవోలు సమ్మిరెడ్డి, ఆంధ్రయ్య, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను చెందపు రఘు తండ్రి చెందపు గంగాధర్, ని॥ ఇ.నెం. 5-93, గ్రా॥ శెట్‌పల్లి, మం॥ మోర్తాడ్, నిజామాబాద్ తెలంగాణ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. V3766131 గలది. నేను శెట్‌పల్లి నుండి మోర్తాడ్‌కి బైక్ వస్తున్నప్పుడు మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు సంప్ర సెల్: 6305640174

NTZ-338282

**CHANGE OF NAME**

I, **KAVERI GUMMADELLI W/O. GUMMADELLI KONDAIAH** (OLD NAME) R/O. H.NO.13-57/7, TOWN AND MDL. BHEEMGAL, DIST. NIZAMABAD. T.S., INDIA HENCE MY NAME CHANGED AS **GUMMADELLI SHARADHA W/O. GUMMADELLI KONDAIAH (NEW NAME)**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## శతాధిక వృద్ధురాలి మృతి



లింగుబాయి (ఫైల్)

మాక్లూర్, జనవరి 7: మండలంలోని మానిక్‌బండార్ 3వ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీకి చెందిన శతాధిక వృద్ధురాలు గుర్రం లింగుబాయి సోమవారం రాత్రి మృతి చెందింది. ఈమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇటీవల గుర్రం లింగుబాయి వందేండ్లు పూర్తి చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బంగారు గొలుసు చోరీ

నవీపేట, జనవరి 7: మండలంలోని ఓ గ్రామంలో మహిళ మెడలో నుంచి బంగారు గొలుసుతోపాటు సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు ఎస్సై వినయ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నందిగామ గ్రామానికి చెందిన ఇందూర్ గంగామణి గ్రామంలో స్వాధ్యాయ కార్యక్రమానికి తోటి మహిళలతో కలిసి వెళ్లి రాత్రి తిరిగి వచ్చింది. ఇంటి పక్కన ఫోన్ మాట్లాడుతుండగా బైక్‌పై వచ్చిన ఓ గుర్తు తెలియని దుండగుడు గంగామణి ఫోన్‌పై చేతితో కొట్టాడు. ఫోన్ కింద పడగా ఆమె వంగి దానిని తీసుకునే క్రమంలో బంగారు పుస్తెల తాడుతో పాటు సెల్‌ఫోన్‌ను ఎత్తుకొని పారిపోయాడు. బాధితురాలి భర్త ఇందూర్ గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

- **సైబర్ మోసానికి గురైన యువకుడు** - వేల్పూర్ జనవరి 7: సైబర్ నేరగాళ్ల బారిన పడిన ఓ వ్యక్తి మోసపోవంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. మండలానికి చెందిన ఓ వ్యక్తికి ఫేస్‌బుక్ చూస్తుండగా ఒక లింక్ వచ్చింది. దానిపై క్లిక్ చేయగా అతనికి ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు సంపాదించడం కోసం సహాయం చేస్తామని మెస్సేజ్ వచ్చింది. దానికి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1100 అవుతాయని చెప్పగా బాధితుడు పంపించాడు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత కూడా పలు దఫాలుగా 4,30,000ను ఫోన్‌పే ద్వారా గుర్తు తెలియని వ్యక్తికి పంపించాడు. తర్వాత నిందితులు ఫోన్‌లిఫ్ట్ చేయకపోవడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు సైబర్‌సెల్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు.
- **మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య**- మోర్తాడ్, జనవరి 7: సంవత్సర కాలంగా మద్యానికి బానిసై పాటిల్‌దీపక్ (30) యానంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై విక్రమ్ మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గుజరాత్ రాష్ట్రం సూరత్‌కు చెందిన పాటిల్ దీపక్ తన భార్య పాటిల్‌రాణితో కలిసి మోర్తాడ్‌కు బతుకుదెరువు కోసం వచ్చాడు. కూలీపనిచేస్తున్న దీపక్ మద్యానికి బానిసై రోజూ మద్యంతాగి వచ్చి భార్యతో గొడవపడే వాడు. సోమవారం రాత్రి భార్యతో గొడవపడి బయటికి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.
- **పాఠశాలకు పోడియం వితరణ** - వేల్పూర్ జనవరి 7: మండలంలోని మోతె ఉన్నత పాఠశాలకు పోడియం అవసరమని వ్యాయామ ఉపాధ్యాయుడు సురేశ్‌కుమార్ కోరగా రోటరీ సభ్యుడు వంగా వివేకానంద స్పందించి అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు రజనీశ్ కిరాడ్ హెచ్‌ఎం వైద్య గణేశ్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.
- **పేకాట రాయుళ్ల అరెస్ట్** - బోధన్ రూరల్, డిసెంబర్ 7: సాలూర మండలంలోని సాలంపాడ్ శివారులో పేకాట స్థావరంపై బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. పేకాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.22,260 స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.
- **డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు శిక్ష**
మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్/నవీపేట/మాక్లూర్, జనవరి 7: కమ్మర్‌పల్లికి చెందిన టేకు రమేశ్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజులు జైలుశిక్ష విధిస్తూ ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మంగళవారం తీర్పునిచ్చినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. నవీపేట మండలంలోని నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై వినయ్ తెలిపారు. ఈనెల 29 నుంచి 30 వరకు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మండలంలోని శివతండాకు చెందిన కేతావత్ సంతోష్, మద్దేపల్లికి చెందిన ఇస్లావత్ శివరాం, పొతంగల్‌కు చెందిన తోకల సంజీవ్ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడినట్లు ఎస్సై పేర్కొన్నారు. మద్యం తాగివాహనం నడిపిన బోధన్‌కు చెందిన బంటు శ్రీనివాస్ మాక్లూర్ మండలం దాస్‌నగర్ వద్ద పోలీసులకు పట్టుబడ్డాడు. జిల్లా కోర్టులో న్యాయమూర్తి నూర్జహాన్ బేగం రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.
- **పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన** - నందిపేట్, జనవరి 7: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై ఎస్సై చిరంజీవి మంగళవారం కల్పించారు.
- **ఘనంగా ఫ్రెషర్స్, ఫేర్‌వెల్ పార్టీ** - మాక్లూర్, జనవరి 7: విజయ్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం ఫ్రెషర్స్, ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన హాజరై మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురేశ్ పాల్గొన్నారు.
- **బ్యాక్ ఫీడింగ్ లైన్ ప్రారంభం**- భీమ్‌గల్, జనవరి 7: బడాభీమ్‌గల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు బ్యాక్ ఫీడింగ్ లైన్‌ను భీమ్‌గల్, జక్రాన్‌పల్లి నుంచి డీఈ రాజేశ్వర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఏడీఈ వినోద్ కుమార్, ఏఈ రూప్‌సాయి, సబ్‌ఇంజినీర్ గోపి లైన్‌ఇన్‌స్పెక్టర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.
- **నీటి సౌకర్యం కల్పించాలి**- శక్కర్‌నగర్, జనవరి 7: బోధన్ పట్టణ శివారులోని తమ వైకుంఠధామంలో నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం బ్రాహ్మణ సేవా సమాజ్ ప్రతినిధులు మున్సిపల్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు.
- **డ్యూయల్ డెస్కుల వితరణ**- ఆర్మూర్‌టౌన్, జనవరి7: ఆలూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.75 వేల విలువ గల డ్యూయల్ డెస్కులను ఏనుగు దయానందరెడ్డి విరాళంగా అందజేసినట్లు హెచ్‌ఎం మురళి మంగళవారం తెలిపారు.